06ATP08_06ATP08.qxd 09-07-2023 PM 11:31 Page 1



# సీఎం జగన్‌కు అభినందనలు తెలిపిన వైసీపీ నాయకులు



సమావేశంలో మాట్లాడుతున్న వైసీపీ నాయకులు

**కంబదూరు,జూలై 9,ప్రభాతవార్త**

కళ్యాణదుర్గంలో జరిగిన రైతు దినోత్సవ సభలో ఏపి సీఎం వైస్ జగన్‌మోహన్‌రెడ్డి నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా బైరవానితిప్ప ప్రాజెక్ట్ భూసేకరణకు 208 కోట్లు నిధులు మంజూరు చేస్తున్న ప్రకటన చేయడంతో కంబదూరు మండలం వైసీపీ నాయకులు సీఎం వైయస్ జగన్‌మోహన్‌రెడ్డికి,మంత్రి ఉషా శ్రీ చరణ్‌కు ప్రత్యేక అభినందనలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు.మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమివేశంలో రాష్ట్ర జానపద కాళాకారుల డైరెక్టర్ బాబురెడ్డి,జడ్పిటిసి గుద్దెళ్ళ నాగరాజు.సచివాలయ మండల కన్వీనర్ గంగాధర మాట్లాడుతూ శాలివాహన,అంబేద్కర్,బీసీ హాస్టల్,నాయి బ్రాహ్మణ,ఈడ్గా,బసవేశ్వర లింగాయత్,భవణాల నిర్మాణం పలు అభివృద్ధి కార్యక్రమాల కోరకు నిధులను కేటాయించడం ఎంతో శుభపరిణామం అన్నారు.చంద్రబాబుకు ఎన్నికల సమయంలో మాత్రమే ప్రజలు,రైతులు గుర్తుకు వస్తారని ఎద్దేవా చేశారు.40 ఏళ్ళ రాజకీయ ఇండస్ట్రీ అను చేప్పుకోనే చంద్రబాబు రాష్ట్రానికి చేసింది శూన్యం అని మండిపడ్డారు.రైతుల సంక్షేమాన్ని అలోచించిన సీఎం మాట తప్పకుండా పంట నష్టపోయిన రైతులకు పంట భీమా కింద రాష్ట్ర వ్యాప్తంగా 1,117 వెయ్యి నూట పదిహేడు కోట్ల నిధులను రైతుల ఖాతాలకు జమచేచడంతో రైతుల హృదయాలను గులుచుకున్నారని పేర్కొన్నారు.రైతు భరోష కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రతి ఏటా రైతన్న కష్టాన్ని తీర్చేందుకు రైతు భరోష పథకం ద్వారా రైతులకు 7500 రూపాయలను అందిస్తూ,ఇతర రాష్రాటలకు ఆదర్శంగా నిలవడమే కాకుండా,వ్యవసాయ రంగంలో విప్లవాత్యక మార్పులు తీసుకోస్తున్నారని ప్రశంశించారు.ప్రజా సంక్షేమం కోసం నిరంతరం పరితపిస్తూ పాలన సాగిస్తున్న ఎకైక నాయకుడు జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు.ప్రధానంగా సీఎం సభను విజయవంతం చేసిన ప్రతి ఒక్క వైసీపీ కార్యకర్తకు,అభిమానులకు వారు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోవిందు,రైతు ప్రధాన కార్యదర్శి నీలి శంకరప్ప,సచివాలయ కన్వీనర్ రామస్వామి,ఎంపిటిసి మల్లేష్,ఈడిగ హరి,ఆలయ కమిటీ చైర్మన్ వంకటేశులు,మైనార్టీ నాయకులు అలీ,మల్లిచహనుమంతరాయుడు,రవి,రాజు,లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు శాపంగా మారిన జగన్ పాలన



సమావేశంలో మాట్లాడుతున్న టీడీపీ నాయకులు

**కంబదూరు,జూలై 9,ప్రభాతవార్త**

వైసీపీ ప్రభుత్వ పాలన రైతులకు శాపంగా మారుతుందని టీడీపీ కార్యనిర్వహక కార్యదర్శి రామ్మోహన్ చౌదరి పేర్కొన్నారు.కంబదూరు మండల కేంద్రంలోని టీడీపీ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమవేశంలో ఆయన మాట్లాడుతూ కళ్యాణదుర్గం సభలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి మాట్లాడిన మాటలు హాస్యధ్పకరంగా ఉన్నాయన్నారు.టీడీపీ హయాంలో చంద్రబాబు నాయుడు ముఖ్య మంత్రిగా ఉన్నప్పుడు కుందుర్పి బ్రాంచ్ కెనాల్‌కు 930 కోట్లు మంజూరు చేసి ముప్పై శాతం పనులు చేస్తే జగన్ ముఖ్య మంత్రి అయిన తరువాత ఈ ప్రాజెక్ట్‌ను మంత్రి ఉషా శ్రీ చరణ్ తుంగలో తోక్కారని మండిపడ్డారు.ఇప్పుడు ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో బీటిపి ప్రాజెక్ట్‌కు 208 కోట్లు మంజూరు చేస్తున్నమని రైతులను మోసం చేస్తున్నారని ధ్వజమెత్తారు.నాలుగు సంవత్సరాల్లో బీటిపి ప్రాజెక్ట్ పనులకు సంబంధించి ఒక గంపెడు మట్టైన తీశారా అని ప్రశ్నించారు.ఆనాడు చంద్రబాబు రైతులకు 90 శాతం సబ్సిడితో డ్రిప్‌ను అందించారని గుర్తు చేశారు.ఈ సమావేశంలో సీనియర్ నాయకులు ధండా వెంకటేశులు,అవుల తిప్పేస్వామి,ఐపార్శపల్లి ప్రభారక్ తదితరులు పాల్గొన్నారు.

# యువతి ఆత్మహత్య

**గుత్తి, జూలై 9 ప్రభాతవార్త**

గుత్తి మండలంలోని కొజ్జేపల్లి గ్రామానికి చెందిన శివలక్ష్మి (21) అనే యువతి ఆదివారం ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. ఆరు నెలల క్రితం తల్లి చనిపోవడం, అంతకుముందు సోదరి చనిపోవడంతో ఆమె మనోవేదనకు గురయ్యేంది. అవివాహితురాలైన ఆమె మనస్థాపానికి గురై ఈ అఘాయిత్యానికి ఒడిగట్టినట్లు తెలుస్తోంది. అందిన సమాచారం మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు.

# గాజుల అదేన్నను సన్మానించిన బలిజ సంఘం నాయకులు



సన్మానిస్తున్న దృశ్యం

**రాయదుర్గం,జూలై 9,ప్రభాతవార్త**

పట్టణంలోని బలిజ సంఘం సభ్యులు గాజుల సుధాకర్,పసుపులేటి రవి మూడు వాహనాలను ఏర్పాటు చేసి దాదాపు 50 మంది బలిజ సంఘం సభ్యులు అనంతపురం చేరుకోని తెలుగుదేశం పార్టీ పౌర రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ గాజుల అదేన్నను సన్మాణించారు.అనంతరం వారు మాట్లాడుతూ ఈయనకు ఆ పదవి రావడం చాలా సంతోషంగా ఉందటూ రాబోయే కాలంలో మరెన్నో పదవులు రావాలనివారు కోరారు.ఈ కార్యక్రమంలో గాజుల సుధాకర్,పసుపులేటి రవి,వెంకటస్వామి, మహేష్, కోదండ, రాయు,కృష్ణమూర్తి,తిప్పేస్వామి,కేశవ తదితరులు పాల్గొన్నారు.

# సర్వేంద్రియానం నయనం ప్రధానం



కంటి పరీక్షలు నిర్వహిస్తున్న వైదద్యులు

**డి.హిరేహాళ్ జులై 9 ప్రభాతవార్త**

మానవుడి శరీరంలో అన్నిటికన్నా ప్రధానమైనది కన్ను అందుకే పెద్దలు సర్వేంద్రియానం నయనం ప్రధానం అన్నారని వైద్యులు బోయ వెంటేష్ తెలిపారు. ఆదివారం డి.హిరేహాళ్ మండలం ఎం.హనుమాపురం గ్రామంలో జాతీయ మానవ హక్కుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో కర్నూలు అమీలియ కంటి ఆసుపత్రి బృందం ఉచిత మెగా కంటి పరీక్ష శిబిరం ఏర్పాటుచేశారు. ఈ శిబిరంలో పాల్గొన్న వైద్యులు మాట్లాడుతూ మారుమూల గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు సేవలందించడంవల్ల సార్థకత చేకూరుతుందన్న ఆలోచనతో ఇక్కడ ఈ శిఇబిరం ఏర్పాటు చేయడం జరిందన్నారు. ఇందులో 145 మంది కంటి పరీక్షలు చేయించుకోగా 39 మందికి కంటి శస్త్ర చికిత్సలు చేయాల్సి ఉందని వారికి కర్నూలులో చికిత్సలు చేయనున్నట్లు వైద్యులు తెలిపారు. ఈ శిబిరంలో అమీలియ ఆసుపత్రి సిబ్బంది, జాతీయ మానవ హక్కుల నేతలు అనంతపురం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంటు కావలి ఈశ్వర, డి.హిరేహాళ్ బొమ్మనహాళ్, బ్రంహసముద్రం ప్రెసిడెంట్లు డాక్టర్ శివశంకర్, డాక్టర్ అనిల్‌కుమార్, డాక్టర్ వడ్డేమల్లయ్య, వైకాపా నాయకుడు శిరామరెడ్డి పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్‌తో కంబదూరు వాసి మృతి



**బ్రహ్మసముద్రం జూలై 09 ప్రభాతవార్త,**

మండంలోని కన్నేపల్లి గ్రామంలో వున్న డిష్‌వైరును మరమ్మత్తులు చేయడానికి వచ్చిన కంబదూరు మండలం జిక్కిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన హనుమంతు ప్రమాదవశాత్తు విద్యుత్ వైర్లు తగిలి కింద పడి మరణించినట్టు గ్రామస్తులు తెలిపారు

మృతి చెందిన హనుమంతు

# వైద్యురాలికి ఘనసన్మానం

**గుత్తి, జూలై 9 ప్రభాతవార్త**

గుత్తి పట్టణంలోని శాంతిప్రియ నర్సింగ్‌హోం నిర్వాహకురాలు డాక్టర్ శాంతిప్రియను పెన్షనర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా సత్కరించారు. ఇటీవల ఆమె పామిడి మండలం లయన్స్‌క్లబ్ అధ్యక్షురాలిగా ఎంపికయ్యారు. ఈ నేపథ్యంలో ఆమె చేస్తున్న స్వచ్ఛంధ సేవా కార్యక్రమాలు మరింత విస్మృతపరచాలని కోరుతూ ఆమెకు సన్మానం చేశారు. ఈ కార్య క్రమంలో సంఘం కార్యదర్శి కుళ్లాయిబాబు, అశోక్, రవి, మైను, మాధవి, మంజుల, స్రవంతి, తదితరులు పాల్గొన్నారు.

# ‘అమ్మఒడి’ కోసం తప్పని ఎదురుచూపులు..!

-బ్యాంకులు, సచివాలయాల చుట్టూ తిరుగుతున్న సగానికి సగం మంది తల్లులు

-ఆలస్యంగా ఈకేవైసీ చేయించుకున్నవారికి వారంలో డబ్బులు పడతాయంటున్న అధికారులు

**ఉరవకొండ, జూలై 9 ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం జగనన్న అమ్మఒడి పథకం ద్వారా అందిస్తున్న ఆర్థిక సాయం కోసం విద్యార్థుల తల్లులు ఎదురుచూస్తున్నారు. ఒకటి నుండి ఇంటర్ వరకు చదువుతున్న విద్యార్థుల తల్లులు 42.61 లక్షల మంది ఖాతాల్లోకి 15,000 రూపాయలు చొప్పున (స్కూల్ మెయింటెనెన్స్ ఫండ్, టాయిలెట్ మెయింటెనెన్స్ ఫండ్ రూ.2వేల రూపాయలు పోనూ) రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి గతనెల 28న 2022-23 విద్యా సంవత్సరానికి సంబంధించి వరుసగా నాలుగో ఏడాది 6,392 కోట్ల రూపాయలు సాయాన్ని బటన్ నొచ్చి విడుదల చేసిన విషయం తెలిసిందే. సీయం బటన్ నొక్కి నేటికి 11 రోజులు గడిచిపోయినా ఇప్పటికీ లబ్దిదారుల్లో సగానికి సగం మంది ఖాతాల్లోకి డబ్బులు జమ కాకపోవడంతో తల్లులు సెల్‌ఫోన్లు పట్టుకొని బ్యాంకులు, సచివాలయాలు, వాలంటీర్ల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. గతంలో ఎప్పుడూ ఈ పరిస్థితి ఎదురుకాలేదని ఈసారి సాయం ఖాతాల్లో ఇప్పటివరకు జమ కాలేదని ఎవరిని అడిగినా పడుతుందని మాత్రమే చెబుతున్నారని తల్లులు ఆందోళన చెందుతున్నారు. ఈ విషయమై సంబంధిత శాఖ అధికారులను అడిగితే ఈకేవైసీ ఆలస్యంగా చేయించుకున్న వారి ఖాతాల్లో మాత్రమే డబ్బులు పడటం ఆలస్యమైందని మరో వారం రోజుల్లో అందరి ఖాతాల్లోనూ డబ్బు జమ అవుతుందని చెబుతున్నారని అంటున్నారు. జిల్లా అధికారులు స్పందించి సమస్య ఎక్కడుందో తెలుసుకొని అర్హులైన తల్లులందరి ఖాతాల్లోకి జగనన్న అమ్మఒడి సాయం జమ అయ్యేలా చూడాల్సి ఉంది.



పట్టణంలోని ఒక బ్యాంకులో అమ్మఒడి సొమ్ము ఖాతాల్లో జమ అయిందో లేదో చూసుకోవడానికి ఎగబడుతున్న తల్లులు

# చిన్నముష్టూరులో ఇరువర్గాల మధ్య ఘర్షణ

-నలుగురికి తీవ్ర గాయాలు, జిల్లా కేంద్ర ఆసుపత్రికి తరలింపు



ఘర్షణలో గాయపడిన వారు

**ఉరవకొండ, జూలై 9 ప్రభాతవార్త**

మండల పరిధిలోని చిన్నముష్టూరు గ్రామంలో ఆదివారం ఉదయం ఇరువర్గాల మధ్య ఘర్షణ జరుగగా నలుగురు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు. గ్రామంలోని కొండలో బండరాళ్లు కొట్టుకొనేందుకు ఇదివరకు హద్దులు ఏర్పాటు చేసుకోగా మీరు హద్దులు దాటారంటే మీరు దాటారంటూ ఇరువర్గాలు కట్టెలతో కొట్టుకోవడంతో తలలు పగిలి ఒక వర్గానికి చెందిన వడ్డే రాజు, నాగరాజు, మరొక వర్గానికి చెందిన వడ్డే వీరాంజినేయులు, వడ్డే ప్రసాద్ గాయపడ్డారు. గాయపడిన వారికి ఉరవకొండ ప్రభుత్వాసుపత్రిలో ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన చికిత్సపై వైద్యుల సూచనల మేరకు జిల్లా కేంద్ర ఆసుపత్రికి తరలించారు. ఈ విషయమై ఇరువర్గాలు పరస్పరం పిర్యాదు చేసుకోవడంతో గాయపడిన వారిపై కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ టి.పి.వెంకటస్వామి తెలిపారు.

# తాగునీటి ఎద్దడికి నివారణకు చోరవ



బోర్ డ్రిల్లింగ్ ప్రారంభం చేస్తున్న దృశ్యం

**అమరాపురం,జూలై 9,ప్రభాతవార్త**

మండల పరిధిలో పి.శివరం గ్రామం నందు తాగునీటి సమస్య ఉందని గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో తిప్పేస్వామి దృష్టికి మరియు స్థానిక ఎంపీపీ ఈరన్న,జడ్పిటిసి స్వారక్క నరసింహమూర్తి, వైస్ ఎంపీపీ కృష్ణమూర్తికి గ్రామ ప్రజలు విన్నవించారు. తక్షణం స్పందించిన ప్రజా ప్రతినిధులు మండల పరిషత్ నిధులతో కోత్త భోరు వేయడానికి ఆదివారం బోర్ డ్రిల్లింగ్ చేయడానికి పూజా కార్యక్రమాలను డ్పిటిసి,ఎంపీపీ,వైస్ ఎంపీపీ, సర్పంచ్ మంజులా సిత్తన్న స్థానిక నాయకులు అంబరీష్ బాబు, శివరం మంజులతో పాటు నాయకులు పాల్గొన్నారు.

# సీఎం పర్యటనను విజయవంతం చేసినందుకు ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

**శెట్టూరు, జులై 9 ప్రభాతవార్త**

శెట్టూరు మండలం, మంలంలోని నాయకులంతా ముఖ్యమంత్రికి బహిరంగ సభను అత్యంత విజయం చేసేందుకు కృషి చేసినందుకు గాను ఆ పార్టీ నాయకులు జిల్లా సేవాదళ్ అధ్యక్షులు, పెరుగుపాళ్యం సర్పంచు, తీన్మార్ తిమ్మరాజు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి అత్యంత వెనుకబడిన ప్రాంతంగా కళ్యాణదుర్గం గుర్తించి ఇన్‌పుట్ సబ్సిడి, వాతావరణ భృమా, రైతులకు మేలు చేసినటువంటి బిటిపి కాల్వపనులకు ఎటువంటి ఆటంకం కలగకుండా, భూములు కోల్పోయిన రైతులకు వెంటనే పరిహారం అందే విధంగా, పరిహారం కింద 208 కోట్లను తక్షణమే విడుదల చేసే విధంగా అధికారులను ఆదేశించారు. పరిహారం అందిన వెంటనే పనులను ప్రారంభించి అతి తొందరలోనే బిటిపికి నీరు ఇచ్చి, శెట్టూరు మండలంలోని ప్రతి చెరువుకి నీరు వదిలి, రైతుల కళ్లలో ఆనందం చూడడమే జగన్న లక్ష్యం అని, నాయకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కనుకూరు పంచాయితీ ఇన్‌చార్జ్ హరినాథ్‌రెడ్డి, వైస్‌ఎంపిపి చెవుల కిష్టప్ప, పాఠశాల చైర్మన్ చటాకుల రామాంజినేయులు, మాజీ ఎంపిపి రాం భీమప్ప,మాజీ సర్పంచు వీరభద్రప్ప, బసంపల్లి శ్యామ్‌సుందర్ చౌదరి, మాజీ సర్పంచు సోమశేఖర్, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు రామాంజినేయులు, గోపి యాదవ్, డీలర్లు మహమ్మద్ రఫీ, దుర్గేష్, నీలప్ప పాల్గొన్నారు.

# రెండు రోజుల పాటు అంగన్‌వాడీల ఆందోళన -సిఐటియు

**పుట్టపర్తిటౌన్, జులై 09, ప్రభాతవార్త**

అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలంటూ సోమ, మంగళవారం రెండు రోజుల పాటు జరిగే ఆందోళనను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఇ.ఎస్.వెంకటేష్ కోరారు. ఆదివారం ఒయన ఒక ప్రకటన విడుదల చేస్తూ అంగన్‌వాడీ వర్కర్లు, యూనియన్‌ల ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ వరకు ర్యాలీగా వెళ్ళి నిరసన తెలిపి అక్కడ నుండి ఆర్‌డిఓ కార్యాలయానికి చేరకుంటామని, అక్కడ రెండు రోజుల పాటు వంటావార్పు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. అంగన్‌వాడీలకు కనీస వేతనాలు ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, గ్రాడ్యుటి ఇవ్వాలని డిమాండ్ చేశారు. జిల్లాలోని అంగన్‌వాడీలు, సహాయకులు, ఆయాలు అందరూ పాల్గొనాలని సిఐటియు పిలుపునిస్తోందన్నారు. నిరసనలూందోళనలు ప్రజా సంఘాల అభ్యుదయ వాదులు మద్దతు ఇవ్వాలని ఆయన కోరారు.

# మధుసూదన్‌రెడ్డికి మమ్మల్ని విమర్శించే అర్హతలేదు..!

-ముందు ఆయన నిజాయితీగా ఉండి ఇతరులను విమర్శించాలి

-క్రమశిక్షణ తప్పినందునే ఆయన్ను పార్టీ సస్పెండ్ చేసింది

-విలేఖరుల సమావేశంలో బెస్త కార్పోరేషన్ డైరెక్టర్ కె.వి.రమణ



విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న బెస్త కార్పోరేషన్ డైరెక్టర్ కె.వి.రమణ తదితరులు

**ఉరవకొండ, జూలై 9 ప్రభాతవార్త**

వై.మధుసూదన్‌రెడ్డికు మమల్ని విమర్శి ంచే అర్హత ఎక్కడుందని ముందు ఆయన నిజాయితీ ఉండి ఆపై ఇతరుల గూర్చి మాట్లాడాలని బెస్త కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ కె.వి.రమణ అన్నారు. పట్టణంలోని స్థానిక వైసీపీ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి అనుచరులు పార్టీను బ్రష్టుపట్టిస్తున్నారని, భూదం దాలు, భూకబ్జాలు చేస్తున్నారని మాపై ఆరోపణలు చేసే ముందు ఒక్కసారి ఆత్మవిమర్శ చేసుకోవాలన్నారు. తాను విశ్వేశ్వరరెడ్డికు అనుచరుడిని కాదని సహచరుడినని ఎవరికో అనుచరుడిగా ఉండటానికి తాను సిద్దంగా లేనన్నారు. పార్టీలో ఉండి క్రమశిక్షణ తప్పి పార్టీ నాయకులపైనే విమర్శలపై చేస్తున్నాడన్న ఉద్దేశంతోనే ఆయన్ను పార్టీ సస్పెండ్ చేసిందన్నారు. అనంతపురం రూరల్‌లో మాకు హక్కుగల 5 ఎకరాల భూమిలో 2008లో డి-ఫారమ్ పట్టా ఇచ్చి 1బి అడంగల్‌లో తన పేరు చేర్చారన్నారు. తాను భూకబ్జాకు పాల్పడ్డానని నిరూపిస్తే తలవంచుతానని తప్పు అని తేలితే ఆయన నాలుక నేలకు రాస్తాడా అని సవాల్ చేశారు. రాకెట్ల నారాయణరెడ్డి లాంటి ఆదర్శ భావాలు కల్గిన తండ్రికి కొడుకై ఉండి ఆయన పేరుకు భంగం కలిగించేలా బ్రతుకుతున్నారని లాభం లేకుండా ఆయన ఏపనీ చేయలేదన్నారు. కొందరు ఆయన వెనుక ఉండి నడిపిస్తున్నారని వారి చేతిలో ఆయన కీలుబొమ్మగా మారాడన్నారు. విశ్వేశ్వరరెడ్డి గెలిస్తే తానే కారణమని ఓడిపోతే అహంకారం, విశ్వ వైఖరే కారణమని చెప్పుకొంటు న్నాడని వాపోయారు. ఈ సందర్భంగా మధుసూదన్‌రెడ్డిపై వివిధ వ్యక్తిగత విమర్శలు చేస్తూ సెటిల్‌మెంట్లు చేసి డబ్బులు తీసుకున్నాడని ఆరోపించిన కె.వి.రమణ వాటిపై సీఐడీ విచారణ జరుపాలని కోరారు. ఈ సమావేశంలో ఎంపీపీ చందా చంద్రమ్మ, మార్కెట్ కమిటీ ఛైర్మెన్ బోయ సుశీలమ్మ, ఉప సర్పంచ్ జి.వన్నప్ప, కురుబ, ఎంబీసీ కార్పొరేషన్ల రాష్ట్ర డైరెక్టర్లు కె.గోవిందు, జోగి వెంకటేష్, వైసీపీ పంచాయతీరాజ్ విభాగం జిల్లా అధ్యక్షుడు యం.బసవరాజు, మాజీ జెడ్పీటీసీ ఎస్.తిప్పయ్య, మాజీ ఎంపీపీ ఏ.సి.ఎర్రిస్వామి, నాయకులు మూలగిరిపల్లి ఓబన్న, జోగి భీమన్న తదితరులు పాల్గొన్నారు.

# ఉరవకొండకు పెన్నహోబిళేశ్వర చేనేత క్లస్టర్ మంజూరు

-క్లస్టర్‌కు చేనేత జౌళిశాఖచే తొలి విడతగా రూ.59.32 లక్షల నిధులు మంజూరు

-ఎంపీ తలారి రంగయ్య, మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి కృతజ్ఞతలు చెప్పిన చేనేత నాయకులు



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ చందా చంద్రమ్మ, వైసీపీ చేనేత విభాగం నాయకులు

**ఉరవకొండ, జూలై 9 ప్రభాతవార్త**

భారత ప్రభుత్వం నేషనల్ హ్యాండ్‌లూమ్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం (ఎన్‌హెచ్‌డీపీ) ద్వారా ఉరవకొండకు పెన్నహోబిళేశ్వర చేనేత క్లస్టర్ మంజూరు చేసిందని వైసీపీ చేనేత విభాగం నాయకులు తెలిపారు. పట్టణంలోని వైసీపీ పార్టీ కార్యాలయంలో ఆదివారం ఉదయం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఎంపీపీ చందా చంద్రమ్మ, ఎం.సి.నాగభూషణ, మిడతల చంద్రమౌళి తదితరులు మాట్లాడారు. ఎంపీ తలారి రంగయ్య, మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి సహకారం, కృషితో 1,64,56,000 రూపాయల ప్రాజెక్టు వ్యయంతో కూడిన క్లస్టర్ మంజూరు అయిందని క్లస్టర్‌లో 320 మంది సభ్యులు ఉంటారన్నారు. క్లస్టర్‌కు తొలి విడతగా క్యాపిటల్ అసెస్‌మెంట్, ఇతర నిర్మాణాల కోసం 59.35 లక్షల రూపాయలను ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. క్లస్టర్‌కు ఉరవకొండ మేజర్ గ్రామ పంచాయతీ ఇదివరకే సాయినగర్‌లో 20 సెంట్ల పబ్లిక్ పర్పస్ స్థలం కేటాయించిందని అందులో క్లస్టర్ నిర్మాణాలు చేపడతామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 8 క్లస్టర్లు మంజూరుకాగా అందులో ఉరవకొండకు ఒక క్లస్టర్ మంజూరు కావడం శుభపరిణామమని క్లస్టర్ చేనేత కార్మికుల ఆర్థిక పురోగాభివృద్ధికి ఎంతగానో దోహదపడుతుందన్నారు. ఈ సందర్భంగా ఎంపీ తలారి రంగయ్య, మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డికు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో చేనేత నాయకులు పంచాయతీ వార్డు సభ్యుడు వేల్పుల వాసుదేవుడు, కరూరు వెంకటేశులు, కాసుల ఆంజినేయప్రసాద్, బీరే శివ, లక్కా ఎర్రిస్వామి, బ్రహ్మయ్య, అమర్‌నాథ్, సుదర్శన్, ఆర్.సి.ప్రసాద్, రెడ్డి ఆంజినేయులు, పోసా రామాంజి, నీలూరు మోహన్, శీనా, మల్లేసి, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# జోరుగా వ్యవసాయ మోటార్లు స్టార్టర్లు విద్యుత్ వైర్లు అపహరణ

- చోద్యంచూస్తున్న అధికారులు

- రూ.రెండు లక్షల నష్టం

**బొమ్మనహాళ్, జులై 9 ప్రభాతవార్త**

మండల పరిధిలోని కొనగనహళ్లి గ్రామంలో వేదవతి నది ఒడ్డున బోరు బావులు వేసుకుని పంట సాగు చేస్తున్న రైతులకు సంబంధించిన విద్యుత్ మోటార్లు స్టార్టర్లుకేబుల్ వైర్లు రాత్రికి రాత్రే గుర్తు తెలియని వ్యక్తులు అపహరించుకుని పోయారని రైతులు తెలిపారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.. ఏప్రిల్ మాసంలో పత్తి పంట సాగు చేశామని పంట దిగుబడి వచ్చే సమయంలో విద్యుత్‌వైర్లు స్టార్టర్లు మోటార్లు గుర్తు తెలియని వ్యక్తులు అపహరించుకుని పోవడంపై రైతులకు తీవ్రమైన నష్టం వాటిల్లిందని వాటి విలువ సుమారు రెండు లక్షల రూపాయలు ఉంటుందని వారు తెలిపారు. గతంలో రెండు సార్లు జరిగాయని అయినా ఇప్పటికీ వ్యక్తులు ఎవరో బయటపడలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు ఇప్పటికైనా గుర్తించి రైతులకు న్యాయం చేయాలని వారు కోరారు. మండలంలో ఇదే విధంగా పలు గ్రామలను సైతం రైతులను మర్చిపోయారని అపహరించకపోయిన వారిని సంబంధిత అధికారులు గుర్తించి రైతులకు న్యాయం చేయాలని మండల ప్రజలు కోరారు.

# గోవధ నిషేధ చట్టం పటిష్టంగా అమలు జరిగేనా..!

- మండలంలో జోరుగా గోమాంసం విక్రయాలు - అధికారుల హెచ్చరికలు బేఖాతరు

**విడపనకల్లు, జూలై 9 ప్రభాతవార్త**

మండల పరిధిలోని గ్రామాల్లో ప్రతి ఆదివారం ఆవులు, దూడలను పదుల సంఖ్యలో అక్రమంగా వధించడం తద్వారా మాంసాన్ని విక్రయించడం సర్వసాధారణంగా మారుతోంది. స్వలాభం కోసం సుదూరం నుండి వాటిని రప్పించి మరీ వధిస్తుండడం విక్రయించడం జరుగుతోంది. గో మాంసాన్ని అధిక ధరలకు విక్రయించి సొమ్ము చేసుకోవడం పరిపాటిగా మారుతోంది. జంతు బలులు చట్ట ప్రకారం నేరమని అలా చేసిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం తాజాగా హెచ్చరికలు జారీ చేసినా అవి ఎక్కడ ఫలితాలివ్వడం లేదనే విమర్శలున్నాయి. దూడలు, గేదెలతో పోల్చుకుంటే ఆవులు అధికంగా వధించబడుతున్నట్లు సమాచారం. ఇలాంటి వారిపై ఆంధ్రప్రదేశ్ గోహత్య నిషేధ చట్టం 1977 కింద కేసు నమోదు చేయవచ్చు. అయితే గోవధను చూసి చూడనట్లు పోతుండడం వల్ల గోవధలు జరుగుతున్నా కేసులు నామమాత్రంగా నమోదువుతున్నట్లు ఆరోపణలు గోవధలు అధికమయ్యేందుకు కారణమవుతోంది. జంతువధ చట్ట ప్రకారం ఆచారాల పేరుతో ఆవులు, గేదెలు, దూడలను వధించడం నేరం. ఎవరు వధించినా, వధకు ప్రేరేపించినా, పశువుల వధకు రవాణా చేసినా శిక్షించబడతారు. ఏదైనా పశువును వధించిలాంటే ఆ జంతు వధకు తగినదని ఆ ప్రాంతానికి నియమించబడిన సమర్థ అధికారి నుండి వ్రాతపూర్వకంగా దృవీకరణపత్రాన్ని పొందాలి. చట్టణంలోని నిబంధనల ప్రకారం సమర్థ అధికారి ద్వారా జారీ చేయబడిన చెల్లుబాటు అయ్యే ఫిట్నెస్ సర్టిఫికెట్ లేకుండా జంతువులు రవాణాను నిషేధిస్తూ రూపొందించబడ్డాయి. ఒక వాహనంలో ఆరు జంతువులకు మించి రవాణా చేయరాదు. చట్ట ప్రకారం పశువులు అక్రమ రవాణా చేసేవారితో పాటు అమ్మినవారు, కొన్నవారు శిక్షార్హులు అవుతారు. ఇలాంటి అనేక నిబంధనలు చట్టంలో వున్నప్పటికి ప్రభుత్వం, అధికారుల్లో లోపించిన చిత్తశుద్ధి కారణంచేత విచ్చలవిడిగా గోవులు, పశువుల వధ పెరిగి మాంసం విక్రయాలు మండల వ్యాప_ంగా అధికంగా జరుగుతున్నాయి. అక్రమ గోవధ మూఢాచారాలతో ప్రోత్సహిస్తున్న వారు లేకపోలేదు. గోవధలకు కొంత మంది అధికారులతో పాటు పలుకుబడి కలిగిన వారు సహకరిస్తున్నట్లు ఆరోపణలు వున్నాయి. గోవధలతో పాటు జంతుబలులను జంతు సంరక్షణ చట్టప్రకారం చిత్తశుద్ధితో అమలు చేయగలిగితే జంతు సంరక్షణకు వీలవుతుంది. ఎన్నో దుచాచారాలను రూపు మాపుతున్న మనం మానవత్వాన్ని ప్రశ్నించే బహిరంగ జంతుబలులను అనాధిగా అరికట్టలేకున్నాం. అధికారుల సాక్షిగా, కనిపించని చట్టాల నేపథ్యంలో జంతు బలులు నిరాఘాటంగా జరుగుతున్నాయి. గోవధతో పాటు జంతుబలులను, గోమాంసాన్ని విక్రయించడంపై నిషేధించేందుకు సరైన రీతిలో స్పందించాల్సి వుంది. కబేళాలకు తరలివెళుతున్న మూగ జీవాల రోదనను అర్థం చేసుకుని తాజాగా ప్రభుత్వం జంతు సంరక్షణ చట్టాన్ని ఉల్లంఘించే వారిపై కేసులు నమోదు చేస్తామని చేసిన హెచ్చరికల నేపథ్యంలోనైనా గోవులతో పాటు అన్ని రకాల జంతువుల సంరక్షణకు అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సిందే.



